క్లుప్తంగా

పంటల పరిశీలన



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని వజ్జపల్లి గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంటను ఏఈవో ప్రణీత పరిశీలించారు. అధిక వర్షాల వల్ల పత్తి పంట నీరు పట్టడం జరిగిందన్నారు. 19:19:19 తో పాటు మైక్రో న్యూట్రియంట్స్ పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో రైతులు బాపురావు, గంగాధర్ రావు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైపై చర్యలు తీసుకోవాలి



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎమ్మార్పీఎస్ నాయకులను కించపర్చిన తాడ్వాయి ఎస్సైపై తగు చర్యలను తీసుకోవాలని కోరుతూ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు చిట్యాల సాయన్న, బాగయ్యలు శుక్రవారం ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులుకు వినతిపత్రం అందించారు. ప్రేమజంట విషయంలో తాడ్వాయి పీఎస్‌లో మాట్లాడేందుకు వెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులను ఎస్సై బెదిరించారన్నారు.

కళ్ల భద్రతపై అవగాహన



గాంధారి(ఎల్లారెడ్డి) : మండల పరిధిలోని గండివేట్, ముదొల్లి గ్రామాల్లో శుక్రవారం జిల్లా సంక్షేమ శాఖ అధికారి, మండల ప్రత్యేకాధికారం బావయ్య, ఎంపీడీవో రాజేశ్వర్‌తో కలిసి పర్యటించారు. గండివేట్ జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయించారు. కంటిచూపు పై అవగాహన కల్పించారు. అంగన్ వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ముదొల్లిలో పరిసరాలను పరిశీలించారు.

పార్టీ బలోపేతానికి కృషిచేయాలి



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కలసిమెలిసి ఉండి పార్టీని మరింత బలోపేతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి అన్నారు. తాడ్వాయి మండలంలోని సోమారం గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు షౌకత్‌అలీ, చరణ్‌రెడ్డి, మేకల రాజు తదితరులున్నారు.

మాల్తుమ్మెదలో వైద్యశిబిరం



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని మాల్తుమ్మెద జీపీ కార్యాలయంలో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో యంఎల్‌హెచ్‌పీలు దేవిదాస్, అపర్ణ, లావణ్య 185 మందికి వైద్యపరీక్షలు చేసి వారిలో అవసరమైన వారికి మందులను అందజేశారు. జీపీ కార్యదర్శి అశోక్, సూపర్‌వైజర్ సునంద, ఏఎన్ఎం సాయమ్మతోపాటు ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆర్డీవో మన్నె ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని మల్లయ్యపల్లి గ్రామంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా వారు మల్లయ్యపల్లి గ్రామాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో ప్రకాష్, సిబ్బంది తదితరులున్నారు.

తాడ్వాయిలో హిందీ భాషాదినోత్సవం



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో గలగ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం హిందీభాష దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ బాషాదినోత్సవాన్ని పురస్కరించుకొని దేమికలాన్ పాఠశాలలో హిందీపండిత్ దగ్గినారాయణ ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో వినాయకుడికి పూజలు చేస్తున్న కలెక్టర్



అన్నదానంలో పాల్గొన్న కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



తాడ్వాయిలో మహిళల కుంకుమార్చన

శివ శివమూర్తివి గణనాథా..

జిల్లావ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లోని మండపాల్లో కొలువుదీరిన గణనాథులకు భక్తులు భక్తితో పూజలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం మండపాల వద్ద మహిళలు కుంకుమార్చనలు పూజలు, ఆయా మండపాల వద్ద అన్నదానాలు చేస్తున్నారు. రాత్రివేళల్లో చిన్నా పెద్దా కలిసి కోలాటం ఆడుతున్నారు. వినాయక మండపాల వద్ద వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నారు. – సాక్షి, నెట్‌వర్క్



నాగిరెడ్డిపేట అక్కంపల్లిలో గణేశ్ మండపం వద్ద సామూహిక కుంకుమార్చన చేస్తున్న మహిళలు



సదాశివనగర్‌లోని రెడ్డి యూత్ గణేశ్ మండపం వద్ద 101 రకాల పదార్థాలతో పూజలు



దోమకొండలో సామూహిక కుంకుమార్చన



బిచ్కుందలో గణేశ్ మండపానికి నగదు అందజేస్తున్న షేక్‌పాషా



రాజంపేటలో పూజలందుకుంటున్న గణనాథుడు



బీబీపేట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో..



బీర్కూర్‌లో ప్రసాదాన్ని అందిస్తున్న బీజేపీ నాయకులు



కొటాట్‌పల్లిలో గణనాథుడి నిమజ్జన శోభాయాత్ర



జిల్లా కేంద్రంలో వాసవి గణేశ్ కమిటీ ఆధ్వర్యంలో..



వాంబే కాలనీలో అన్నదానం

ఓటర్ జాబితాలో తప్పులను సవరిస్తాం

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి మండలంలోని 31 జీపీలకు సంబంధించి వార్డుల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితాను ఆర్డీవో మన్నె ప్రభాకర్ శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో విడుదల చేశారు. ముసాయిదా ఓటర్ల జాబితాకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలుంటే ఓటర్లు ఈనెల 21వ తేదీ లోగా ఫిర్యాదు చేయాలన్నారు. తుది ఓటర్ల జాబితా ఈనెల 28న విడుదల చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీవో ప్రకాష్ తదితరులున్నారు.

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వార్డుల వారిగా డ్రాఫ్ట్ ఓటరు లిస్ట్‌ను ఎంపీడీవో సంతోష్‌కుమార్ ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంపీవో సురేందర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శేషాచారి తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ రూరల్ : బాన్సువాడ మండలానికి సంబంధించి పంచాయతీ ఎన్నికల బూత్ లెవల్ ఓటరు జాబితాను పంచాయతీ నోటీస్ బోర్డుపై అతికించినట్లు జీపీ కార్యదర్శి సాయికుమార్ తెలిపారు.

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని 41 గ్రామ పంచాయితీల ఓటరు జాబితాను శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నరేష్ ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంపీవో మలహరి, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని వివిధ జీపీ కార్యాలయాల్లో శుక్రవారం ముసాయిదా ఓటరు జాబితాలను ప్రచురించారు. నాగిరెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రభాకర చారి, సూపరింటెండెంట్ వినోద్, సీనియర్ అసిస్టెంట్ ప్రకాశ్ ఓటర్‌జాబితాను ప్రచురించారు.

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఓటర్ లిస్ట్‌లను మండల ప్రత్యేకాధికారి రాజారాం విడుదల చేశారు. ఎంపీడీవో సయ్యద్ సాజీద్ అలీ, ఎంపీవో సవితారెడ్డి, సూపరింటెండెంట్ హన్మాండ్లు, ఏపీవో మల్లేష్ తదితరులున్నారు.



ఎల్లారెడ్డిలో ఓటర్ల జాబితాను విడుదల చేస్తున్న ఆర్డీవో ప్రభాకర్, తదితరులు

భిక్కనూరు : మండలంలోని 18 జీపీ కార్యాలయల్లో 182 వార్డులకు సంబంధించి ఓటర్‌ల జాబితాను ఆయా నోటీస్‌బోర్డులపై అతికించినట్లు భిక్కనూరు ఎంపీడీవో రాజ్‌కిరణ్ రెడ్డి అన్నారు. ఆయన వెంట భిక్కనూరు ఈవో మహేష్‌గౌడ్ ఉన్నారు.

నిజాంసాగర్(జుక్కల్) : నిజాంసాగర్, మహమ్మద్ నగర్ మండలాల్లోని అన్ని గ్రామ పంచాయతీల్లో శుక్రవారం పంచాయతీ అధికారులు, బీఎల్‌వోలు ఓటరు జాబితాను ప్రకటించారు. జాబితాలో తప్పులు ఉంటే చూసుకోవాలని సూచించారు.

రాజంపేట : రాజంపేట మండలంలో శుక్రవారం అధికారులు మండల పరిషత్ కార్యాలయం తోపాటు జీపీలకు సంబంధించి వార్డుల వారీగా ఓటరు జాబితాను ఎంపీడీవో రాజేశం, ఎంపీవో రఘురాం విడుదల చేశారు.

దోమకొండ : మండలంలోని 9 జీపీలకు సంబంధించి ఓటర్ జాబితాను శుక్రవారం మండల పరిషత్ నోటీస్ బోర్డులపై ఎంపీడీవో ప్రవీన్‌కుమార్ ప్రచురణ చేశారు.సీనియర్ అసిస్టెంట్ మాణిక్ రావు, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ తదితరులున్నారు.

ఆధ్యాత్మికం

రేపు బస్వాపూర్‌లో సరస్వతి యజ్ఞం



భిక్కనరు : మండలంలోని బస్వాపూర్‌లో ఈ నెల 15వ తేదీ ఆదివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం వరకు 495వ శ్రీ సరస్వతి యజ్ఞంను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పబ్బ పెంటయ్య, పబ్బ సత్యానారాయణ, పబ్బ శ్రీనివాస్, పబ్బ చంద్రం తెలిపారు. శుక్రవారం యజ్ఞంనకు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణరెడ్డిని ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందజేశారు.

వైభవంగా గురు మహరాజ్ పల్లకీ ఊరేగింపు



మద్నూర్(జుక్కల్) : మండల కేంద్రంలో శుక్రవారం గురు మహరాజ్ పల్లకి ఊరేగింపు సేవా కార్యక్రమం వైభవంగా జరిగింది. ప్రతి ఏడాది గణేశ్ నవరాత్రుల్లో వచ్చే దశమి ఆర్య వైశ్యుల గురువైన గురు మహరాజ్ పుణ్యతిథి కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

సమాచారం..

నేడు నటేశ్వరశర్మ సంస్మరణ సభ

కామారెడ్డి అర్బన్ : తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో ఈనెల 14న శనివారం ఉదయం 10-30గంటలకు స్థానిక సీనియర్ సిటిజన్స్ ఫోరం జిల్లా భవనంలో దివంగత కవి, రచయిత అయాచితం నటేశ్వరశర్మ సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు తెరవే జిల్లా అధ్యక్షుడు గఫూర్ శిక్షక్ ఈ సందర్భంగా తెలిపారు.

నేడు, రేపు అర్ధచాతుర్మాస్య కార్యక్రమాలు

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి సిరిసిల్లరోడ్డులోని గీతా మందిర్ 42వ అర్ధ చాతుర్మాస్య పూర్ణాహుతి సందర్భంగా ఈనెల 14, 15 తేదీల్లో విశేష కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు గీత మందిర్ ప్రతినిధి అర్వపల్లి రమేష్ తెలిపారు. జ్ఞాన చైతన్యనంద స్వామిజీ ఆధ్వర్యంలో 14న శనివారం ఉదయం 9గంటల మధ్యాహ్నం వరకు ఏకాదశి పూజ, 15న మధ్యాహ్నం అన్నదానం ఉంటుందన్నారు.

ఉత్సాహంగా ఫ్రెషర్స్ పార్టీ

బాన్సువాడ : బాన్సువాడ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా నోడల్ అధికారి సలాం మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఇంటర్ విద్యే కీలకమని అన్నారు. విద్యార్థుల నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అసద్ ఫారుఖ్, జిల్లా ప్రిన్సిపల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అజ్మల్‌ఖాన్, అధ్యాపకులు గంగాధర్, శ్రీనివాస్, రమ్యశ్రీ తదితరులు ఉన్నారు.



కళాశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థి

సంక్షిప్తం

విద్యార్థులకు వైద్య పరీక్షలు

నిజాంసాగర్(జుక్కల్) : మహమ్మద్‌నగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం భవిత కేంద్రం ఆధ్వర్యంలో ఫిజియోథెరపి వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యుడు అరుణ్ కుమార్ ఫిజియోథెరపి చికిత్సలు చేశారు. హెచ్‌ఎం మధుసూదన్ రాజ్, ఐఈఆర్‌టీ చిన్నసాయిలు తదితరులున్నారు.

సీతారాం ఏచూరి ఆశయాలు సాధిద్దాం

కామారెడ్డి టౌన్ : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆశయాలను సాధిద్దామని డీటీఎఫ్ మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు విజయరామరాజు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సీతారం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీవీఎం రాష్ట్ర కార్యదర్శి విఠల్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముదాం అరుణ్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సురేశ్ తదితరులున్నారు.

నిజాంసాగర్(జుక్కల్) : కామ్రేడ్ సీతారం ఏచూరి మృతికి సంతాపంగా శుక్రవారం జుక్కల్ మండల కేంద్రంలో సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ నాయకులు ఘనం నివాళ్లు అర్పించారు. ఎస్ఎఫ్ఐ జుక్కల్ మండల అధ్యక్షుడు షైక్ పిర్దోస్, సీఐటీయూ నాయకుడు సురేశ్ గొండ తదితరులు ఉన్నారు.

మొగాలో రక్తదాన శిబిరం

మద్నూర్(జుక్కల్) : డోంగ్లీ మండలంలోని మొగా గ్రామంలోని సార్వజనిక్ గణేశ్ మండల్ ఆధ్వర్యంలో శుక్రవారం గణేశ్ మండపం వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. బాన్సువాడ ప్రభుత్వ ఆస్పత్రి ఆధ్వర్యంలో వచ్చిన వైద్య సిబ్బంది 32 మంది రక్తదాతలను పరీక్షించి రక్తం సేకరించారు. బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ పాకేత్ వర్మ, పీఆర్వో ఆనంద్, ల్యాబ్ టెక్నిషియన్లు శ్రీనివాస్, రాఘవేందర్ తదితరులున్నారు.

ఇసుక వేలాన్ని అడ్డుకున్న గ్రామస్తులు

బిచ్కుంద(జుక్కల్) : మండలంలోని గోపన్‌పల్లి గ్రామ శివారులో 18 ఇసుక అక్రమ డంప్‌లను రెవెన్యూ అధికారులు సీజ్ చేసి శుక్రవారం వేలంపాట నిర్వహించారు. ఇసుక డంపులు వేసిన వ్యక్తిని అధికారులు పట్టుకొని కేసు నమోదు చేసేంతవరకు ఇసుక వేలం వేయవద్దని గ్రామస్తులు అడ్డుకొని రెండు గంటలు ఆర్ఐతో వాగ్వివాదానికి దిగారు. ఇసుకను ఇతరులకు ఇవ్వకుండా మందిరం నిర్మాణానికి ఇవ్వాలన్నారు. హజ్గుల్‌కు చెందిన వ్యక్తి 18 టిప్పులను రూ. 30,600 తీసుకున్నాడు.

చిన్నారులకు ఆటల పోటీలు

పిట్లం(జుక్కల్): మండలంలోని చిల్లర్గి గ్రామం బోయవాడ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ మాసం సందర్భంగా చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శోభ, ఆయా షాహేదా, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

మాచారెడ్డి : ఆడపిల్లలు ఆకతాయిల పట్ల అప్రమత్తంగా ఉండాలని కామారెడ్డి జిల్లా షీ టీం ఆర్గనైజర్ సౌజన్య సూచించారు. శుక్రవారం మండలంలోని లచ్చాపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు షీటీంలపై అవగాహన కల్పించారు. ఎవరైనా ఈవ్ టీజింగ్ చేస్తే భయపడకుండా షీటీం 87126 86094కు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ ఆర్గనైజర్ రాజేందర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

- బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి
- బిచ్కుంద తహసీల్ కార్యాలయం తనిఖీ

సాక్షి ఎఫెక్ట్..

బిచ్కుంద(జుక్కల్) : మండలంలోని పుల్కల్, ఖద్గాం, శెట్లూర్, హజ్గుల్ మంజీరా నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణాను అరికట్టాలి చర్యలు తప్పవని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి తహసీల్దార్ సురేష్‌ను ఆదేశించారు. శుక్రవారం 'సాక్షి'లో 'గుట్టల్లో ఇసుక అక్రమ డంపులు' వచ్చిన కథనానికి సబ్ కలెక్టర్ స్పందించారు. శుక్రవారం బిచ్కుంద తహశీల్దార్ కార్యాలయం సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తగినంత సిబ్బంది లేకపోవడంతో ప్రధానంగా ఇసుక సమస్య వస్తుందని తహసీల్దార్ సురేశ్ సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. హజ్గుల్, శెట్లూర్‌లో, ఖద్గాం గ్రామాల్లో నలభై ట్రాక్టర్లలో ఇసుక నింపి రవాణాకు సిద్ధంగా ఉన్నాయని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో రెవెన్యూ, పోలీసులు ట్రాక్టర్లు పట్టుకోవడానికి శెట్లూర్, ఖద్గాం, హజ్గుల్ గ్రామాలకు వెళ్లారు. వారికి ముందస్తు సమాచారం చేరడంతో కొన్ని ట్రాక్టర్లు అక్కడి నుంచి వెళ్లిపోయాయి. ఇసుక నింపుకొని వస్తున్న ఆరు ట్రాక్టర్లు అధికారులను చూసి రోడ్డు పైనే ఇసుక ఖాళీ చేసి ట్రాక్టర్లు వదిలేసి డ్రైవర్లు పారిపోయారని ఆర్ఐ రవీందర్ తెలిపారు. ఇసుక లోడ్‌తో ఉన్న ఒక ట్రాక్టను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు.



సుల్తాన్‌పేట్ గుట్టలో డంపులు..

మద్నూర్ మండలంలోని సుల్తాపేట్ శివారు గుట్టలో ఇసుక డంపుల కోసం ఇసుక ముఠ మకాం మార్చారు. ఖద్గాం, శెట్లూర్ మంజీరా నుంచి శుక్రవారం సుల్తాన్‌పేట్ గుట్టలో ఇసుక డంపులు వేశారు. ఖద్గాం గ్రామానికి ఆనుకొని ఉన్న సుల్తాన్‌పేట్ మద్నూర్ మండలంలో ఉంది. బిచ్కుంద మండల పరిధి కాదని అధికారులు, పోలీసులు పట్టుకోలేరని భావించి ఇలా మకాం మార్చారు. మద్నూర్ మండల అధికారుల కళ్లుగప్పి సుల్తాన్‌పేట్‌లో డంపులు చేసిన ఇసుకను లారీలలో నింపి తరలిస్తున్నారు.

పిల్లలకు పోషకాహారాన్ని అందించాలి

బీబీపేట : అంగన్‌వాడీ కేంద్రంలో చదివే పిల్లలందరికీ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని ఇన్‌చార్జి సీడీపీవో పద్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషకాహార వారోత్సవాలు కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. సూపర్‌వైజర్ మంగ, అంగన్‌వాడీ టీచర్ శారద పాల్గొన్నారు.

రాజంపేట : ఐదేళ్లలోపు పిల్లలకు తల్లిదండ్రులు పౌష్టికాహారం అందించాలని రాజంపేట మెడికల్ ఆఫీసర్ విజయలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రజిత సూచించారు. శుక్రవారం రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు.

బీబీపేట : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం మండల ప్రత్యేక అధికారి సతీష్ పరిశీలించారు. చిన్నారులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. ఎంపీడీవో పూర్ణచంద్రోదయకుమార్, ఎంపీవో కృష్ణ పాల్గొన్నారు.



అంగన్‌వాడీలో వారోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

రుణాలు చెల్లిస్తేనే పథకాలివ్వాలి

భిక్కనూరు : మండల కేంద్రంతో నాలుగేళ్లుగా కొన్ని డ్రాక్వా గ్రూపులకు చెందిన మహిళలు తీసుకున్న రుణాలను చెల్లించడంలేదని వారందరికి ప్రభుత్వ పథకాలు, రేషన్ సరుకులు అందించవద్దంటూ భిక్కనూరు తహశీల్దార్ శివప్రసాద్‌కు, ఎంపీడీవో రాజ్‌కిరణ్‌రెడ్డిలకు మండల మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రాలను అందజేశారు. కొందరూ డ్వాక్రా మహిళలు ప్రైవేట్ ఫైనాన్స్‌ల్లో మైక్రో ఫైనాన్స్‌ల్లో రుణాలు తీసుకుని వారికి అధిక వడ్డీ చెల్లిస్తున్నారే తప్ప, వాణిజ్య బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను చెల్లించట్లేదన్నారు. వీరందరికి ప్రభుత్వ పథకాలు, పింఛన్లు, రేషన్ బియ్యం ఇవ్వవద్దని వారు తహశీల్దార్, ఎంపీడీవోలను కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్, మండల సమాఖ్య అధ్యక్షురాలు రాజమణి తదితరులున్నారు.



ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న మహిళలు

సకాలంలో సిలబస్ పూర్తి చేయాలి



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకాలంలో సిలబస్‌ను పూర్తిచేయాలని నాగిరెడ్డిపేట మండల ప్రత్యేకాధికారిణి లక్ష్మీప్రసన్న సూచించారు. నాగిరెడ్డిపేట మండలంలోని గోపాల్‌పేట హైస్కూల్‌ను శుక్రవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని డిజిటల్ బోర్డుల పనితీరును ఆమె పరిశీలించారు. వంటగది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఏజెన్సీ నిర్వాహకురాలికి ఆమె సూచించారు. ఆమె వెంట ఎంపీడీవో ప్రభాకరచారి, పంచాయతీ కార్యదర్శి కిష్టయ్య తదితరులున్నారు.

యువతకు స్వయం ఉపాధిలో శిక్షణ

కామారెడ్డి అర్బన్: తెలంగాణ స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ మైనారిటీ యువతకు నైపుణ్య శిక్షణ కోసం వచ్చే నెల 4వ తేదీ లోపు దరఖాస్తులు కోరుతున్నట్టు మైనారిటీ సంక్షేమ జిల్లా అధికారి టి.దయానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీ, విద్య, ఆరోగ్యం, అకౌంటింగ్, సిఏ, టాలీ, ఐటీ, జీఎస్టి, హౌసింగ్, వెటర్నరీ, డెయిరీ, ఫ్యాషన్ డిజైన్ టైలరింగ్, బ్యూటీషియన్, హర్టికల్చర్, డ్రైవింగ్, ఎలక్ట్రీషియన్, ఫైర్‌సేఫ్టీ, స్మార్ట్ ఫోన్ రిపేర్ తదితర అంశాల్లో నచ్చిన శిక్షణ పొందవచ్చన్నారు. వివరాలకు జిల్లా కలెక్టరేట్‌లోని తమ కార్యాలయంలో లేదా హైదరాబాద్‌లోని నాంపల్లిలోని మైనారిటీ కార్యాలయంలో సంప్రదించవచ్చన్నారు.

ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు



భిక్కనూరు : విద్యార్థులు చదువును కష్టం అనుకోకుండా ఇష్టపడి చదివితే అత్యుత్తమ ఫలితాలను సాధించవచ్చని ఓఎన్‌జీసీ ఇంజినీర్ జూంగారి సంతోష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రూ. 25వేల విలువచేసే షూలను శుక్రవారం పంపిణీ చేశారు. తాను ఇదే పాఠశాలలో చదివి ఓఎన్‌జీసీలో ఇంజినీర్‌గా పనిచేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు గాలిరెడ్డి, సుదర్శన్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ కిష్టగౌడ్, హెచ్‌ఎం రాంచందర్‌రావులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



బాన్సువాడ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను శుక్రవారం బాన్సువాడలో బీజేపీ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ దేశ ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసేలా అనుచిత వ్యాఖ్యలు చేయడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీనివాస్, శంకర్‌గౌడ్, లక్ష్మీనారాయణ, పాశం భాస్కర్‌రెడ్డి, కోనాల గంగారెడ్డి తదితరులున్నారు.